# సరేకాని - ఈ శాస్త్రుల్లు ఎకరంపాటూ ఎలాగ్గా?

● సుధ ●

మా తాత సైన్సుప్రకారం పుల్లల బండి ఎదురుతో బజారు కెళ్ళిన నేను, బజార్లోనే చాల వలసివుండగా, చావు మాటలావుంచి, ప్రచారంలో లేని ఓ పాతలా కాసు దొరకడం, ఎరుగనైనా ఎరుగని ఒకానొక చక్కనిచుక్క ఆకర్షణీయమైన ఓరచూపుతో చిరునవ్వుతో సహా, నన్ను బహూకరించడం జరిగాయి. అయితే, పుల్లలబండివల్లే ఈ బహుమతీ పొందానసుకుని పొరపడి ఘనకార్యం చేయబోతే కొంప మునుచుకుంటారు సుమండీ! నాకైనా, పుల్లలబండీ ఎదురొచ్చిందని తెలియన్నే తెలీదు. "ఏరా, మీ తాత నీకోసం వచ్చాడు? పుల్లలెదురొస్తే చూసుకోకుండా పోయావని, ఆత్రుతగా!" అని మా మామ్మ అడిగేవరకూ.

ఎలాగైతేనేం, బజారూ తద్దతర సందులూ వగైరా చక్కపడుండవలసిన చోట్లు—వెదుక్కున్న తదనంతరం పీకుతున్న కాళ్ళతో ఇంటికొచ్చి "ఒసేయ్" అంటూ అరుగుమీద చతికిలపడ్డాడు. 'మామ్మ' పరుగు పరుగున వెళ్ళి పాక్కు సోలిపోతూన్న తాతని చూచి "అయ్యో! అదేంటండీ! నా ఖర్మ. దుక్కముక్కలా వెళ్ళిన మనిషి! నా జీవితం గంగపాలే! పునిస్త్రీగా శరీరం చాలిద్దామనుకున్నాను. నాకర్మం కాల! అయ్యయ్యో! నీకప్పుడే..." అంటూ, రసపోషణతో చక్కగా విచారాన్ని ఒప్పిస్తూ "ఒరే అబ్బాయి!" అని ఏదో చదువుకుంటున్న నా గుండె లాగిపోయేటట్టు పిలవగా నేను వెళ్ళడం, తాతగారు నన్ను చూసి "ఒచ్చేవా నాయనా!" అని ఏడ్వ మొదలెట్టబోవటం, చచ్చిన భర్త బతికినట్టు మామ్మ సంతోషం పట్టలేని గుండెతో ఏడ్పునవ్వులు కలిపి "రండి లోపలికి రండి" అనడం జరిగాయి. సరే. ముగ్గురుం హాల్లో వున్నాం. ఇంతకూ ఒక్క సుగుణం ఏమిటంటే ఈ సంఘటన మిట్టమధ్యాహ్నం గనుక పక్కఇంటివాళ్ళకైనా తెలియకుండామట్టుకు జరిగిపోయింది.

మా తాతకు పిల్లలులేని కారణాన,—ఉండబోతారనే ఆశకూడ సన్నగిల్లి— యాభై దాటేక—తమ్ముని మనుమడినైన నన్ను (1) తన ఇంటిపేరు నిలబెట్టడానికి. (2) ఆ లోకంలో వున్నా ఆయనకు ఆహారంకొరత లేకుండా చేయడానికి. (3) తన తదనంతరం వున్న నాలుఎకరాల మాగాణీ విభజించి శత్రుపరం చేసేయకుండా ఏకఖండంగా ఏలగలిగేలాగు నాకు సంక్రమింపచేద్దామనే సత్క్రమమైన సదుద్దేశంతోటి, తల్లిపాలు విడిచినప్పట్నుంచీ తెచ్చి పెంచుతున్నమాట మా యావద్గ్రామం ఎరుగున్న విషయమే. లాంఛనప్రాయంగా దత్తతంటూ జరగలేదు గాని, మా తాత మట్టుకు దత్తపుత్రశోకం అనుభవించడంలో సందేహం ఏమాత్రంలేదని మా గ్రామప్రజలలో తెలియనివారుంటారనే నమ్మకం నాకు లేదు.

దీనికి సంబంధించిన కొన్ని వివరాలు మీ పరిశీలనార్థం ఈ దిగువ ఉదాహరిస్తున్నాను. ఎవరికి వారు స్వంత కళ్ళతో చదువుకుని, తన్మనస్సుతోనే విచారించి, ఎవరిదెంతవరకూ న్యాయమో మీ స్వంత పోస్టుఖర్చుమీద తెలియపర్చేయెడల స్వీకరించి కృతజ్ఞుణ్ణిగా వుండటానికి నాకెట్టి అభ్యంతరమూ లేదు. మీకేమైనా అనుమానముండేయెడల అణా స్టాంపు, కాగితం, సిరా మీరు భరించే పద్ధతిని వ్రాతపూర్వకంగా యివ్వగల సమర్థుడను.

ప్రొద్దుటే లేచి, స్నానంచేసుకున్న, ఒంటికి అదీ యిదీ రాసికున్ని, మూలగదిలో పటం ముందు కూర్చుని కళ్లు మూసుకుని నోరు మెదపకుంటాడు తాత. మనం ఈ బాపతు ఏ పనీకూడ చేయ నిశ్చయించం,

"నాకు పంచికట్టు చేతకాదు. ఒకవేళ నువ్వు కట్టినా దానితో నడవటం చేతకాదు" అని ఎంత మొర పెట్టుకున్నా నేను 'పైజామా' వేసుకున్న ప్రతి పర్యాయమూ గోడనపెట్టి తీరేదన్నమాటే.

నాకు కాలేజిచదువుతూడ చెప్పించావుగదా, ఇంగ్లీషు పుస్తకాలవీ చదువుకోవద్దంటా వేమిటి తాతా?" అంటే, ఏదో నల్గురూ ఏం వేడిసిపోతా

రో అని చెప్పించాను గాని, వెధవ చదువు మన కెందుకురా!" అని, నన్ను చదువుకోనీయకుండా పోరి పోరి; రామాయణం, భారతం, భగవద్గీత, బట్టీబట్టి కూర్చోపెట్టుంటాడు. అందులో రాజకీయాలకు సంబంధించిన పుస్తకం నా చేత చూశాడే, ఆ వేళ మా యింటిలో పిసుగల్లినంత శోకాపనలు వగైరా! ఇంకా "ఏ తెల్లవాళ్ళో మనల్ని పాలించాలే గాని, మనకు పరిపాలనేమిట్రా? అయినా మనం సేవకులం, వాళ్ళు ప్రభువులు. వాళ్ళు చెప్పినట్టు చేయకపోతే ప్రభు తిరస్కారం! మహా పాపం!" అంటూ నానా కూతలూ కూసాడు. ఇలాంటప్పుడు నేను ఒకోసారి వాళ్ళ పంపేయడానికి, ముందు తీసుకోవలసిన ప్రాథమిక చర్యలలో మా తాతను తేకుండా చేయడం ఒకటిగా భావించేవాడిని. ఇలాంటివాటన్నిటికీ నేను తను చెప్పినట్టు వినటంలేదని శోకం అనుభవిస్తే, మరి నేనేం చేయాలి? తనికిలా నేనూ ముడుచుకోని కూర్చోడంలేదనో ఏదో ప్రతి చిన్న విషయంలోను నన్నూ డబ్బైయేళ్ళవాడిలాగా ఉండడం లేదనో నేరారోపణ. ఏ కల్లుపాకనుంచైనా, సాని కొంపనుంచైనా సరే బ్రాహ్మడొచ్చేసరికి కాళ్ళు కడిగి నీళ్ళు నెత్తినిపోసుకుని నమస్కరించమంటాడు. ఇంక శకునాలు, ముహూర్తాలు, తిధి వార నక్షత్రాలు వగైరా విషయాల్లో అరితేరిన ఘటం. వీటన్నిటి కలయికతో తయారైన పుణ్యపు ముద్ద. తన నూరుఎకరాల మాగాణీ అని నమ్మేడనటంలో అతిశయోక్తి వుందనుకుంటే మీరు పొరపాటుకి దగ్గరదగ్గరగా వెడుతున్నారన్నమాట.

ఈ సందర్భంలో మా 'మామ్మ' విషయం కూడా చెప్పొద్దూ: ఆవిడ మాపై తగువులన్నిట్లోనూ మనవ్వే బలపర్చేది ఏదోవిధంగా. అయితే నా చిన్నప్పట్నుంచీ మట్టిలో ఆడేననో, ఏదో తిన్నాననో కొట్టటం. తనైనాసరే స్నానం చేయించడం, శుభ్రంగా కాళ్ళు, చేతులూ కడిగితేనేగాని భోజనం పెట్టకపోవడం, నా ఇష్టం వచ్చినట్టు చూచిందల్లా అడిగితే పెట్టకపోవడం, కొంచెం కోపంగానూ కసిగానూ వుండేది. కాని హైస్కూలు ఫారాల్లో సైన్సుమేష్టారు చెప్పిన శాస్త్రాలు విన్నాక మా మామ్మ నన్ను కొట్టిగా చేసినవన్నీ రైటనీ, నేను ఇంతవరకైనా ఇలా బాగా వుండటం ఆవిడవల్లేనని తెలుసుకున్నాను.

ఇంత పూర్వగాధ చెప్పేనే గాని, ఈవేళ ప్రొద్దుట జరిగిన సంఘటన పర్యవసానం ఆస్తి పంపకందాకా ఎందుకొచ్చిందో తెలియదు మరి.

## లేఖలు — వ్రాయండి

ఈనాడు ప్రజలకు బాధాకరములయినవీ, అత్యంత ప్రముఖమైనవీ జీవిత సమస్యలు ఎన్నో అనుక్షణమూ ఉత్పత్తిల్లుతున్నవి. వీటన్నిటినీ ప్రభుత్వపు దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు అన్వేషించాల్సిఉన్నది. అతి సంగ్రహంగా మీరు వ్రాసి పంపే సమస్యల్ని సంతోషపూర్వకంగా మేము ప్రకటిస్తాము. ఈ రూపకమైన మా సేవను 'ఆనందవాణి' పాఠకులు, అభిమానులు ఇంతటినుంచి వినియోగించుకోగలరని ఆశిస్తున్నాము.

-సంపాదకుడు

ఇంక అసలు కథ చెప్పేస్తున్నాను. శ్రద్ధాసక్తులతో వినాలి:

హాల్లో కూర్చున్నాక "నే ననుకుంటూనే ఉన్నాను. ఈవేళ లేవడంతోనే పిల్లి దర్శనం" అని. మొదలుపెట్టి, నేను ఎదురుదాసుకోకండా వెళ్ళడంవల్ల తనకంత శ్రమనిచ్చాననీ, ఏమైనా ప్రతి విషయంలోనూ మొదటినుంచీ తనకు ఏవిధంగానూ నేను అనుకూలంగా వుండటంలేదనీ పెద్ద తగువు. మా ఇద్దరిమధ్య వాదోపవాదాలు. నా ప్రశ్నలకతను సమాధానం చెప్పలేకపోవడం — నానా 'రసాభాసా' అయి, మా తాత ఉగ్రతమ మహాకోపోద్దీప్తుడై ఉన్నపళంగా శాస్త్రులుగార్ని కబురంపి మూడు 'ముషైమాళ్ళు' కింద ముక్కలు నరికించి నాకొకటి, తనకొకటి, మామ్మకొకటి, మిగిలిన ఎకరం చీల్చి చెండాడడం యిష్టంలేక, చాలాకాలంబట్టి ఆశ్రయించుకొనున్న శాస్త్రులుగారికి ఈ శుభలఖాపత్రాలు తయారుచేసినందుకు దానపట్టాగా వ్రాసి, ఒక నమస్కారంతో సమర్పించుకున్నాడు. నాకైనా ఇప్పుడేం బాధ లేదు. తాతా మామ్మా బాపతు, వాళ్ళు పోయేకైనా మనకే. కాని, ఈ శాస్త్రులు ఎకరం మాటా ఎలాగా? అని.